

సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 524.90 అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి ఎస్ఎల్‌బీసీకి 1,800 క్యూసెక్కులు విడుదలవుతోంది.



శంఖారావ సమైక్య స్ఫూర్తి వేడుక

భవానీపురం: విజయవాడ నగరంలో శనివారం శంఖారావ సమైక్య స్ఫూర్తి దినోత్సవం జరిగింది. ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ బాలశౌరి పర్యటన

గన్నవరం: బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి శనివారం గన్నవరం నియోజకవర్గంలో పర్యటించారు. ఎమ్మెల్యే వంశీమోహన్‌తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

న్యూస్‌రీల్

నెమలి దేవస్థానం ఆదాయం రూ.17.04 లక్షలు



గంపలగూడెం(తిరువూరు): ఉమ్మడి కృష్ణాజిల్లాలో విశిష్ట ఆలయంగా విరాజిల్లుతున్న గంపలగూడెం మండలం నెమలి గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలోని హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను శనివారం లెక్కించారు. జూన్ 20వ నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు రూ.17,04,592 ఆదాయం వచ్చిందని ఆలయ సహాయ కమిషన్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు. నగదుతో పాటు 16.600 గ్రాముల బంగారం, కిలో 122 గ్రాములు వెండి లభించాయని పేర్కొన్నారు. గుడివాడ వీరాంజనేయస్వామి ఆలయం కార్యనిర్వహణాధికారి వి.దుర్గాప్రసాద్ పర్యవేక్షణలో నెమలి ఆలయ సిబ్బంది, బ్యాంక్ సిబ్బంది, సత్యసాయిబాబా సేవాసమితి ప్రతినిధులు, సర్పంచి డి.రామకృష్ణ కానుకల లెక్కింపులో పాల్గొన్నారు.

గుర్తింపుకార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

చిలకలపూడి(మచిలీపట్నం): కృష్ణా జిల్లాలో వివిధ కళారంగాల్లో అనుభవం ఉండి, ఇంత వరకు గుర్తింపు కార్డులు పొందని కళాకారులు వాటి కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి ఎం.వెంకటేశ్వరప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో సూచించారు. జానపదం, సాంఘిక, పౌరాణిక నాటకాల్లో అనుభవం కలిగిన కళాకారులు స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయం నుంచి ధ్రువీకరణ పత్రంతో దరఖాస్తుతో పాటు బ్లడ్‌గ్రూప్, ఆధార్‌కార్డుతో తమ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

వైఎస్సార్ సీపీ డాక్టర్ల విభాగం కృష్ణా జిల్లా అధ్యక్షుడిగా రవిరెడ్డి

కంకిపాడు(పెనమలూరు): వైఎస్సార్ సీపీ డాక్టర్ల విభాగం కృష్ణా జిల్లా అధ్యక్షుడిగా మల్లిరెడ్డి రవిరెడ్డి నియమితులయ్యారు. పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ డాక్టర్ల విభాగం జిల్లా కమిటీని శనివారం నియమిస్తూ పార్టీ కేంద్రం కార్యాలయం శనివారం ఓ ప్రకటనలో విడుదల చేసింది. జిల్లా అధ్యక్షుడిగా గుడివాడ నియోజకవర్గానికి చెందిన మల్లిరెడ్డి రవిరెడ్డి, ఉపాధ్యక్షులుగా గుడివాడ నియోజకవర్గానికి చెందిన కె.విజయకుమార్‌రెడ్డి, పామర్రు నుంచి బొమ్మారెడ్డి రాజశేఖర్‌రెడ్డి నియమితులయ్యారు. జిల్లా ప్రధాన కార్యదర్శులుగా గుడివాడ నుంచి పి.వెంకట్రామిరెడ్డి, పెనమలూరు నుంచి అయోధ్య సత్యనారాయణ, ఎస్.తిరుమలరావు, గన్నవరం నుంచి రాజేష్, పెడన నుంచి గుత్తి మల్లికార్జునరావు, అవనిగడ్డ నుంచి బెల్లపు హరిబాబు, జిల్లా కార్యదర్శులుగా పెడన నుంచి రామ్‌చంద్, గుడివాడ నుంచి ఎస్.శ్రీనివాసులురెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, పెనమలూరు నుంచి మునిపల్లి రామయ్య, బి.వి.శ్రీనివాసరావు, అవనిగడ్డ నుంచి జుజ్జువరపు రామచంద్రరావు, దాసి ప్రవీణ్‌కుమార్ నియమితులయ్యారు. సహాయ కార్యదర్శులుగా పామర్రు నుంచి కె.గణపతి, పెడన నుంచి పి.నాగేశ్వరరావు, గుడివాడ నుంచి ఎస్.ప్రద్యుమ్నకుమార్, గన్నవరం నుంచి పవన్, పెడన నుంచి ఎం.వీరనాగమయ, అవనిగడ్డ నుంచి మున్నంగి రాంబాబు, మాతంగి మనోహర్‌రాజు, పెనమలూరు నుంచి తోట శ్రీకాంత్ నియమితులయ్యారు.

రేపు తెనాలిలో త్రోబాల్ రాష్ట్ర జట్ల ఎంపిక

తెనాలి: ఆంధ్రప్రదేశ్ పురుషులు మహిళల త్రోబాల్ జట్ల ఎంపిక అక్టోబర్ రెండో తేదీన తెనాలిలో జరగనుంది. ఇక్కడి బుర్రిపాలెం రోడ్డులోని శ్రీవివేకానంద సెంట్రల్ స్కూల్ క్రీడామైదానంలో ఉదయం పది గంటలకు జట్ల ఎంపిక జరుగుతుందని త్రోబాల్ అసోసియేషన్, గుంటూరు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రావిపాటి వీరనారాయణరావు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎంపికైన జట్లు అక్టోబరు 22, 23, 24 తేదీల్లో ఉత్తరప్రదేశ్‌లో జరగనున్న జాతీయ పోటీల్లో పాల్గొంటాయని వివరించారు.



కృతజ్ఞతా ర్యాలీ

వైఎస్సార్ వాహన మిత్ర పథకం ద్వారా వరుసగా ఐదో సారి ఆర్థిక సాయం అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞత తెలుపుతూ ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు శనివారం ర్యాలీ నిర్వహించారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామంలో ర్యాలీ జరిగింది. 250 ఆటోలతో డీజేల ద్వారా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను కొనియాడే పాటలతో ర్యాలీ కొనసాగింది. జగనన్నా.. మళ్లీ మీరే ముఖ్యమంత్రిగా రావాలన్నా అంటూ ఆటో డ్రైవర్లు పెద్దపెట్టున నినాదాలు చేశారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ



జగనన్న ఆరోగ్య సురక్ష

- అందరికీ ఆరోగ్య అభయమే పథకం లక్ష్యం
- జిల్లాలో ప్రారంభమైన మెగా ఆరోగ్య మేళాలు
- గ్రామ సచివాలయం, యూపీహెచ్‌సీ పరిధిలో వైద్య శిబిరాలు
- జిల్లాలో 304 మెగా ఆరోగ్యమేళాల నిర్వహణకు ప్రణాళిక
- తొలిరోజు 14 గ్రామాల్లో వైద్య శిబిరాల నిర్వహణ



మెగా ఆరోగ్య మేళాలో రోగికి ఈసీజీ తీస్తున్న వైద్య సిబ్బంది

లబ్బీపేట(విజయవాడతూర్పు): రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక ఆరోగ్య కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగంగా ఇప్పటికే ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా వైద్యులను గ్రామాలకు పంపించి రోగుల ఇళ్ల వద్దే వైద్య సేవలు అందిస్తోంది. తాజాగా జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో మెగా ఆరోగ్య మేళాలు నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాన్ని పక్కా ప్రణాళికతో నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు. ఇప్పటికే 15 రోజుల పాటు ఇంటింటి సర్వే చేసి, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి, వారికి టోకెన్‌లు అందజేశారు. ఆయా గ్రామాల్లో ఆరోగ్య మేళాలు నిర్వహించే సమయంలో వారికి స్పెషలిస్టు వైద్యులు వైద్య పరీక్షలు చేస్తారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా స్థాయి అధికారులతో పాటు, ప్రజా ప్రతినిధులు భాగస్వాములు అవుతున్నారు.

జిల్లాలో 304 మెగా ఆరోగ్య మేళాలు

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా జిల్లాలో 304 ఆరోగ్య మేళాలు నిర్వహించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిర్ణయించారు. గ్రామాల్లో గ్రామ సచివాలయాలు, పట్టణాల్లో యూపీహెచ్‌సీ పరిధిలో ఈ మెగా ఆరోగ్య మేళాలు జరుగుతాయి. జిల్లాలో 257 గ్రామ సచివాలయాలు, 47 యూపీహెచ్‌సీలు ఉన్నాయి. శనివారం ప్రారంభమైన ఈ ఆరోగ్య మేళాలు నవంబర్ 16వ తేదీ వరకు కొనసాగుతాయి. తొలి రోజు 14 ప్రాంతాల్లో ఆరోగ్య మేళాలు జరిగాయి. రేపూడి, కోనాయపాలెం, ఆర్లపాడు, గుంటుపల్లి–1, బలుసుపాడు, చెవిటికల్లు, తొలుకోడు, పెనుగ్రంచిప్రోలు–2, కూనపరాజు పర్వ, కాకరాల, భీమవరం, అల్లూరు, గొల్లపూడి –1, నరసాపురంలో వైద్య మేళాలు జరిగాయి.

ప్రతి శిబిరంలో ఇద్దరు స్పెషలిస్టు వైద్యులు

మెగా ఆరోగ్య మేళాల్లో ఇద్దరు స్పెషలిస్టు వైద్యుల తోపాటు, ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు పాల్గొని వైద్య పరీక్షలు చేస్తారు. అందు కోసం ప్రభుత్వాస్పత్రులు, ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు చెందిన 111 మంది స్పెషలిస్టు వైద్యులకు విధులు కేటాయించారు. వారిలో గైనకాలజిస్టులు, పిల్లల వైద్య నిపుణులు, జనరల్ మెడిసిన్, ఎముకలు – కీళ్ల వైద్య నిపుణులు, కిడ్నీ వైద్య నిపుణులు, జనరల్ సర్జన్స్, ఈఎన్‌టీతో పాటు మరిన్ని విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొని వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తారు. 172 రకాల మందులు పంపిణీచేస్తారు.

ఉచితంగా ఆస్పత్రిలో చికిత్సలు

మెగా ఆరోగ్య మేళాల్లో స్పెషలిస్టు వైద్యులు పరీక్షించిన తర్వాత వారికి ఆస్పత్రిలో చేరి చికిత్స అందించాల్సి ఉంటే పూర్తి ఉచితంగా నిర్వహించనున్నారు. వారికి ప్రభుత్వాస్పత్రిలో లేదా ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రిలోఉచితంగా చికిత్సలు, శస్త్ర చికిత్సలు నిర్వహిస్తారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో, ఇంటికి చేరిన తర్వాత పూర్తిగా కోలుకునే వరకూ వైద్యులు, వైద్య సిబ్బంది పర్యవేక్షిస్తుంటారు. ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.

పూర్తిగా ఉచిత వైద్యం



జిల్లా కలెక్టర్ సారథ్యంలో అన్నిశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో జగనన్న ఆరోగ్య సురక్ష మెగా ఆరోగ్య మేళాలను విజయవంతంగా నిర్వహించే ప్రణాళిక సిద్ధం చేశాం. ఇప్పటికే ఇంటింటి సర్వేలు పూర్తవగా, ఆరోగ్య మేళాలను ప్రారంభించాం. 111 మంది స్పెషలిస్టు వైద్యులు సేవలు అందిస్తారు. మ్యాపింగ్ ఆధారంగా తమకు కేటాయించిన గ్రామాల్లో నిర్వహించే ఆరోగ్య మేళాల్లో పాల్గొంటారు. ఈ మేళాల్లో ఎవరికైనా ఆస్పత్రిలో చికిత్స అవసరమైతే పూర్తి ఉచితంగా అందిస్తాం.

– డాక్టర్ మాచర్ల సుహాసిని, డీఎంహెచ్‌ఓ, ఎన్టీఆర్‌జిల్లా

రాష్ట్రంలో వైద్య విప్లవం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో వైద్య విప్లవం సృష్టిస్తున్నారు. ఇప్పటికే బోధనా స్పత్రులు, ఏరియా ఆస్పత్రులు, పీహెచ్‌సీల రూపురేఖలు మార్చేయడమే కాకుండా, పెద్ద ఎత్తున వైద్యులు, సిబ్బంది నియామకాలు చేపట్టారు. ఫ్యామిలీ డాక్టర్‌తో గ్రామాలకే వైద్యులను పంపి వైద్య సేవలు అందిస్తున్నారు. నేడు మెగా ఆరోగ్య మేళాలతో స్పెషలిస్టు వైద్యులను సైతం గ్రామాలను పంపుతున్నారు. దేశంలో ఇదొక చరిత్రగా నిలిచిపోతుంది. ఇప్పటి వరకూ ఎవరూ చేయని సాహసం చేస్తున్నారు.

– డాక్టర్ మెహబూబ్‌షేక్, వైఎస్సార్ సీపీ వైద్య విభాగం జోనల్ ఇన్‌చార్జి

మెరుగైన వైద్య సేవలే లక్ష్యం


- గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్
- పోసినవారిపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం
- కలెక్టర్ రాజాబాబుతో కలిసి ప్రారంభించిన మంత్రి




ప్రసంగిస్తున్న మంత్రి జోగి రమేష్. వేదికపై కృష్ణా జిల్లా కలెక్టర్ రాజాబాబు, డీఎంహెచ్‌ఓ గీతాబాయి

గూడూరు(పెడన): పేద, మధ్య తరగతి ప్రజలు మెరుగైన వైద్యం కోసం అప్పులపాలు కాకూడదన్న లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ తెలిపారు. గూడూరు మండలం పోసినవారిపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుతో కలిసి మంత్రి జోగి రమేష్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ.. నాడు మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్య శ్రీ పథకానికి రూపకల్పన చేసి ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తే నేడు ఆయన తనయుడిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగు అడుగులు ముందుకు వేసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదు దశల్లో జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటినీ జల్లెడ పట్టి ప్రతి ఒక్కరి ఆరోగ్య సమాచారం సేకరిస్తారన్నారు. తద్వారా ప్రజల అనారోగ్య సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే ఈ పథకం ఉద్దేశమని తెలిపారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి ప్రజలకు రూపాయి ఖర్చు లేకుండా మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందన్నారు. ఇక నుంచి ప్రజారోగ్యం ప్రభుత్వ పర్యవేక్షణలో ఉంటుందన్నారు. కుగ్రామంలో ఉన్న ప్రజలు సైతం ఒక నెట్‌వర్క్‌లోనికి వస్తారని వివరించారు. డీఎంహెచ్‌ఓ డాక్టర్ గీతాబాయి, ఎంపీపీ సంగా మధుసూదనరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్ రంగబాబు, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ తలుపుల వెంకట కృష్ణారావు, సర్పంచి పిండి రమాదేవి, తహసీల్దారు బి.విజయప్రసాద్, ఎంపీడీఓ డి.సుబ్బారావు, వైఎస్సార్ సీపీ నాయకులు పర్ణం మహాలక్ష్మయ్య నాయుడు, మోటేపల్లి రత్నారావు, గొరిపర్తి రవికుమార్, పిండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు శిబిరంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్, అవుట్ పేషెంట్ రిజిస్ట్రేషన్, స్పాట్ రిజిస్ట్రేషన్ కౌంటర్, కేస్ షీట్ కౌంటర్, మందులు ఇచ్చే కౌంటర్, న్యూట్రీషన్ స్టాల్, కంటి పరీక్ష కేంద్రాలను మంత్రి జోగి రమేష్, కలెక్టర్ రాజాబాబు పరిశీలించారు.

స్వచ్ఛత.. జీవన విధానం కావాలి



కంకిపాడులో స్వచ్ఛత హీ సేవ ర్యాలీ



ప్రతిజ్ఞ చేయిస్తున్న పీఆర్ స్పెషల్‌చీఫ్ సెక్రటరీ రాజశేఖర్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండీ చంద్రుడు

పంచాయతీ రాజ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్

కంకిపాడు(పెనమలూరు): స్వచ్ఛత అందరి జీవన విధానం కావాలని పంచాయతీ రాజ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్ ఆకాంక్షించారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం కంకిపాడులోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం వద్ద శనివారం జరిగింది. తొలుత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. పారిశుద్ధ్య పరిరక్షణకు పాటుపడుతున్న క్లాప్ మిత్రలను సత్కరించి నిత్యావసరాలు పంపిణీ చేశారు. అనంతరం క్లాప్ మిత్రలతో కలిసి కాఫీ తాగి వారి యోగక్షేమాలు, కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్ మాట్లాడుతూ.. చెత్తను ఇళ్ల బయట పడేయటం వల్ల రోజుల తరబడి నిల్వ ఉండి దోమలు, ఈగల వృద్ధికి దోహదమవుతుందన్నారు. తద్వారా వ్యాధులు విజృంభిస్తున్నాయన్నారు. ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్వచ్ఛత హీ సేవను ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని కోరారు. ఒక్క రోజు కార్యక్రమంలా కాకుండా నిత్య జీవితంలో పరిశుభ్రత విధానాన్ని పాటించాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండీ గంధం చంద్రుడు మాట్లాడుతూ.. అభివృద్ధి ఉద్యమంగా సాగాలన్నారు. ప్రజా భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. స్వచ్ఛత హీ సేవ అన్ని వర్గాల భాగస్వామ్యంతోనే సాధ్యమన్నారు. ఇది జన ఉద్యమంగా సాగాలన్నారు. గాంధీ జయంతి స్ఫూర్తిగా అక్టోబర్ ఒకటో తేదీన గంట పాటు శ్రమదానం చేయాని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి గాంధీ పార్కు వరకూ ర్యాలీ చేపట్టారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలంటూ నినాదాలు చేశారు. గాంధీ పార్కులో మహాత్ముడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రాంగణాన్ని శుభ్రం చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఊర్మిలాదేవి, డీపీఓ నాగేశ్వర నాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటరమణ, డీఆర్‌డీఏ పీడీ ప్రసాద్, డ్వామా పీడీ జి.వి.సూర్యనారాయణ, సర్పంచ్ బాకీ రమణ, జేసీఎస్ చైర్మన్ రాచూరి చిరంజీవి, డీఎల్‌పీఓ సంపతకుమారి, డీఎల్‌డీఓ నాంచారరావు, ఎంపీడీఓ ఉదయ్‌భాస్కర్, ఈఓపీఆర్డీ మైథిలి పాల్గొన్నారు.

హెచ్ఐవీపై అవగాహన అవసరం



5కే రన్‌లో పాల్గొన్న యువకులు



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు తదితరులు

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): హెచ్ఐవీపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు సూచించారు. బీఆర్టీఎస్ రోడ్డులో ఏపీ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో యూత్ ఫెస్ట్–2023లో భాగంగా శనివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి మారథన్ రెడ్‌రన్, 5కే రన్‌ను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అక్టోబర్ ఎనిమిదో తేదీన జాతీయ స్థాయి మారథన్ గోవాలో జరుగుతుందని తెలిపారు. ఆ పోటీలో రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రత్యేక చట్టం ప్రకారం హెచ్ఐవీ బాధితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడంలో, పనిచేసే చోట, చికిత్స పొందే చోట వివక్ష చూపితే శిక్ష తప్పదని హెచ్చరించారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ.. ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. ఎయిడ్స్ వ్యాధిపై అప్రమత్తత అవసరమని సూచించారు. అనంతరం పోటీల విజేతలకు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. మారథాన్ పురుషుల్లో కె.షైడిరాజు, సాయి కిరణ్ సాహూ, అన్నం దినకర్, మహిళల్లో బి.కరుణ శ్రీ, ఎన్.కనకమ్మలక్ష్మి, వి.హన్నా, ట్రాన్స్ జెండర్ విభాగంలో సత్యనారాయణ నాయక్, కె.నాగార్జున, జి.రమేష్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ఆయుష్ కమిషనర్, స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్.బి.రాజేంద్రకుమార్, అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ కె.కోటేశ్వర్, ఐఈసీ జేడీ డాక్టర్ టి.మంజుల, అడిషనల్ డీఎంహెచ్‌ఓ జె.ఉషారాణి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ జి.సమరం, కార్పొరేటర్లు శర్వాణి మూర్తి, లక్ష్మీపతి పాల్గొన్నారు.

ప్రజల జీవన ప్రమాణాల పెంపునకే ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో భాగంగా ఢిల్లీలోని ప్రగతి మైదాన్ ఐటీపీఓ ఎగ్జిబిషన్ హాల్ నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా సంకల్ప సప్తా కార్యక్రమాన్ని ప్రారంభించారు. నగరంలోని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని వర్చువల్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించడానికే ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం రూపొందించారన్నారు. అక్టోబర్ 3 నుంచి 9వ తేదీ వరకు సంకల్ప్ సప్తా'లో ప్రతి రోజు ఆస్పిరేషనల్ బ్లాక్స్‌లో పలు కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. మొదటి ఆరు రోజులు థీమ్ లో సంపూర్ణ స్వాస్థ్య', సుపోషిత్ పరివార్, 'స్వచ్ఛత', 'కృషి', 'శిక్ష' 'సమృద్ధి దివస్' ఉంటాయని, వారంలోని చివరి రోజు అక్టోబర్ 9న 'సంకల్ప్ సప్తా సమావేశ సమరోహ్'గా జరుపుకుంటారన్నారు. వీడియోకాన్ఫరెన్స్‌లో వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు గౌస్ మొహిద్దీన్, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ టి. శ్రీకాంత్, సీపీఓ వై.శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.నాగమణిమ్మ, హౌసింగ్ పీడీ ఎం.రజనీకుమారి, తిరువూరు ఆర్డీవో వైవీ ప్రసన్నలక్ష్మి, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి కె.అనురాధ, సోషల్ వెల్ఫేర్ డీడీ విజయభారతి, ఎల్డీఎం కె.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

సమాజాన్ని ఉన్నత స్థితికి నడిపించేది కవిత్వమే

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): సమాజాన్ని ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి నడిపించేది కవిత్వమేనని యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఎస్.ఈశ్వరరెడ్డి అన్నారు. సి.రాఘవాచారి ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో శనివారం ఆన్‌లైన్‌లో ప్రత్యేక ప్రసంగాల కార్యక్రమం జరిగింది. ఈశ్వరరెడ్డి సాహిత్యం-సమాజం-కవిత్వం అనే అంశంపై మాట్లాడారు. సాహిత్యాన్ని అధ్యయనం చేయడం జర్నలిస్టులకు మరింత ప్రయోజనకారిగా ఉంటుందని, దానివల్ల రచనా శైలి, భాషా ప్రయోగం ప్రత్యేకత సంతరించుకుంటుందన్నారు. సమావేశంలో యోగి వేమన యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి హాజరై సాహిత్యం-సమాజం-సాహితీ విమర్శ అనే అంశంపై మాట్లాడారు. జర్నలిజం రంగంలో సాహిత్యానికి, సాహితీ విమర్శకు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. ఏపీ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

HDFC BANK హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్.

బ్రాంచి చిరునామా: 1వ అంతస్తు, శ్రీ హరి టవర్స్, నెం.59ఎ-1-5/1, మేరీస్ స్టెల్లా కాలేజ్ ప్రక్కన, విజయవాడ-520008, ఫోన్: 0866-2429130. రిజిస్టర్డు ఆఫీసు: హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ హౌస్, సేనపతి బపత్ మార్గ్, లోవర్ పెరల్ (పడమర), ముంబాయి-400013. CIN: L65920MH1994PLC080618, Website: www.hdfcbank.com

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం) యొక్క సెక్షన్ 13 (2) క్రింద.

ఏదైతే దిగువ సంతకందారుడు (పూర్వపు హెచ్.డి.ఎఫ్.సి లిమిటెడ్ ను హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్‌తో విలీనం చేయబడింది, గౌరవనీయమైన యన్.సి.ఎల్.టి-ముంబై 17 మార్చి 2023 నాటి ఆర్డర్ ద్వారా ఆమోదించబడిన సమ్మేళనం పథకం ద్వారా పరిమితం చేయబడింది) అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్‌యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద, డిమాండ్ నోటీసు జారీచేస్తు సెక్షన్ 13(2) క్రింద ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టబద్ధ ప్రతినిధు(లు) దిగువన సూచిస్తు, దిగువ ఇవ్వబడిన వివరాల ప్రకారం సంబంధిత నోటీసు /ల తేదీ నుండి 60 రోజులలోపు, సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించమని పేర్కొనడం జరిగినది. దిగువ సంతకందారుడు ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టబద్ధ ప్రతినిధు(లు) గల సంబంధిత వివరి చిరునామాకు నోటీసులు పంపించడం జరిగింది. దిగువ సంతకందారుని వద్ద కాపీలు అందుబాటులో ఉన్నాయి. మరియు ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టబద్ధ ప్రతినిధు(లు) వారి అభీష్టానుసారం దిగువ సంతకందారుని నుండి కార్యాలయం పనివేళలలో కాపీలను పొందవచ్చు. పైదానిని అనుసరించి ఇందుమూలముగా ఇవ్వబడిన నోటీసు ప్రకారం, మరొకసారి, ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టబద్ధ ప్రతినిధు(లు)ను కోరడమేమనగా ఈ నోటీసు ప్రచురించిన తేది నుండి 60 రోజులలోగా హెచ్‌డిఎఫ్‌సి కు మొత్తాన్ని చెల్లించమని కోరడమైనది. సంబంధిత పేర్ల దిగువ పేర్కొనబడినవి, చెల్లించాల్సిన మరియు / లేదా గుర్తించిన ఈ తేది వరకు కాలమ్(సి)లో పేర్కొన్న సంబంధిత తేదీల నుండి డిమాండ్ నోటీసులో వివరించిన సంవత్సరానికి 18% తదుపరి వడ్డీతో కలుపుకొని, లోను ఒప్పందంలను మరియు ఇతర డాక్యుమెంట్లు / రాతపూర్వకాలు చదువుకోవలెను. ఏదైనా సంబంధిత ఋణగ్రహీత(లు) చేత అమలైతే, లోను తిరిగిచెల్లించే బాకీ కొరకు సంబంధిత ఋణగ్రహీత(లు) హెచ్.డి.ఎఫ్.సి కు తాకట్టు పెట్టిన సెక్యూరిటీగా ఉన్న దిగువ సెక్యూర్డ్ అస్తు(లు) దిగువన ఇవ్వబడినది.

ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధు(లు)ను గమనించవలసింది ఏమనగా చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలు అవసరం మేరకు అందుబాటులో ఉన్న సమయం ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవచ్చు.

నం.	ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టపూర్వకముగా ప్రాతినిధ్యము వహించువారు(లు)	మొత్తం బకాయిలు	డిమాండ్ నోటీసు తేది.	సెక్యూర్డ్ అస్సెట్(లు) / స్థిరాస్తి వివరములు
1	శ్రీ. పిల్లా సూర్యనారాయణ (ఋణగ్రహీత) & శ్రీమతి.పిల్ల పార్వతి (సహ ఋణగ్రహీత) & మెస్సర్స్ వీసస్ ఎలక్ట్రికల్ మరియు రిఫ్రిజిరేషన్ సర్వీసెస్ (సహ ఋణగ్రహీత)	ది. 31-జూలై-23* నాటికి రూ.34,40,074/-	ది. 07-సెప్టెంబర్-2023	కృష్ణా జిల్లా, గుణదల జిల్లా రిజిస్ట్రార్ ప్రాంతం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, దుర్గా అగ్రహారం, కార్మికపురం, పాత అసెస్మెంట్ నెం.21734, కొత్త అసెస్మెంట్ నెం.186060, యన్.టి.యస్.నెం.649, పాత వార్డు నెం.25, వార్డు నెం.9, ప్రస్తుత వార్డు నెం.22, బ్లాక్ నెం.13, పాత డోర్.నెం. 30-2-7/2, క్రొత్త డోర్.నెం. 30-2/1-4, 96 చ.గ.లలో అనుబంధ భూమితో గల ఆర్.సి.సి రూఫ్డ్ భవనం ఈ దిగువ హద్దులలో **తూర్పు:** మడికట్ల పుల్లమ్మ & వినిశెట్టి నాగేశ్వరరావు గార్ల ఆస్తి మరియు ఈ ఆస్తి మధ్య ఉమ్మడి దారి (ఉత్తరం వైపు 1-9 అడుగులు మరియు దక్షిణం వైపు 2-4 అడుగులు) - 36-0 అడుగులు, **పడమర:** నీలకంఠి వెంకటరామయ్యకు గారి ఆస్తి-36-0 అడుగులు, **ఉత్తరం:** మున్సిపల్ రోడ్-24-0 అడుగులు, **దక్షిణం:** ఆస్తి యొక్క ప్రక్క ఆస్తి దొంగర కోటయ్యకు గారి ఆస్తి-24-0 అడుగులు.
2	శ్రీ కరణం శ్రీహరి (ఋణగ్రహీత), శ్రీమతి కరణం మాధవి (సహ ఋణగ్రహీత) & మెస్సర్స్ శరణ్య ఫుట్‌వేర్ (సహ ఋణగ్రహీత)	ది. 31-జూలై-23* నాటికి రూ.40,42,162/-	ది. 07-సెప్టెంబర్-2023	**షెడ్యూల్-ఏ:** కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, శ్రీనగర్ కాలని, 1వ లైన్, ఆర్.యస్.నెం.143/2ఏ1, అసెస్మెంట్ నెం.18337/80 మరియు 18337/ఏ, క్రొత్త అసెస్మెంట్ నెం.129203 మరియు 129204, వార్డు నెం.14, ప్లాట్ నెం.63, డోర్.నెం.21-10/3-14 మరియు 15 లో 679-0 చ.గ.ల భూమి ఈ దిగువ హద్దులలో **తూర్పు:** 33-0 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** బొబ్బ నిర్మల గారి ఆస్తి, **పడమర:** వెంకటరత్నం మరియు పరమేశ్వరయ్య గారి ఆస్తి, **ఉత్తరం:** వై.ఈశ్వరి గారి ఆస్తి. మొత్తం భూమి 679 చ.గ.లు లేదా 567.73 చ.మీ.లలో అవిభాజ్యపు మరియు అనిశ్చితపు వాటా అయిన 59 చ.గ.లు లేదా 49.33 చ.మీ.ల భూమి. **షెడ్యూల్-బి:** పై ఏ-షెడ్యూల్ భూమిలో బాలాజీ రెసిడెన్సీ పేరుతో నిర్మించిన భవనంలో 1192 చ.అ.ల ప్లింత్ ఏరియా, 253 చ.అ.ల కామన్ ఏరియా మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 120 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియాతో గల గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.జిఎఫ్-2 ఈ దిగువ హద్దులలో **తూర్పు:** ఓపెన్ టూ స్కై, **దక్షిణం:** కామన్ కారిడార్, **పడమర:** ఓపెన్ టూ స్కై, **ఉత్తరం:** ఓపెన్ టూ స్కై.
3	శ్రీమొహ్మద్ రహమతుల్లా (ఋణగ్రహీత)	ది. 31-జూలై-23* నాటికి రూ.26,85,620/-	ది. 07-సెప్టెంబర్-2023	**షెడ్యూల్-ఏ:** కృష్ణాజిల్లా, గుడివాడ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, పెద్దపారపూడి గ్రామం మరియు మండలం, సర్వే.నెం.109/3,4,5,6, మెస్సర్స్ అమ్మ కన్‌స్ట్రక్షన్స్ యజమాని మాటూరి రంగనాథరావు, తండ్రి: మాటూరి వెంకటేశ్వరరావు గారి నుండి సేల్ డీడ్ నెం.4458/2016, తేది: 30-07-2016 ప్రకారం కొనుగోలు చేసిన 8373.2 చ.గ.లు లేదా ఎకరం 1.73 సెంట్ల భూమి ఈ దిగువ హద్దులలో **తూర్పు:** మాటూరి రంగనాథ్ గారి ఆస్తి, **పడమర:** వరగాని వీర వెంకట నాగేంద్ర గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం:** డొంక రోడ్డు, **దక్షిణం:** ఉత్తరం వైపు కాలువ, పై షెడ్యూల్-ఏ ఆస్తిలో వివరించిన మొత్తం 8373.2 చ.గ.లు లేదా ఎకరం 1.73 సెంట్లలో అవిభాజ్యపు మరియు అనిశ్చితపు వాటా అయిన 45 చ.గ.లు లేదా 37.62 చ.మీ.ల భూమి. **షెడ్యూల్-బి:** పై ఏ-షెడ్యూల్ లో అసెస్మెంట్ నెం.212, డోర్.నెం.1/212-ఏ103, ప్లింత్ ఏరియా 882 చ.అ.లు, కామన్ ఏరియా 118 చ.అ.లు, స్టిల్ట్ ఫ్లోర్‌లోని కార్ పార్కింగ్ ఏరియా 100 చ.అ.లలో శ్రీనిధి ఎంపైర్ పేరుతో నిర్మించిన భవనంలో బ్లాక్ - ఏ లోని గ్రౌండ్ ఫ్లోర్ (సాధారణంగా మొదటి అంతస్తు)లోని ఫ్లాట్ నెం.103 ఈ దిగువ హద్దులలో **తూర్పు:** ఓపెన్ టూ స్కై, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:** లిఫ్ట్ మరియు కామన్ కారిడర్, **దక్షిణం:** ఓపెన్ టూ స్కై.

సంవత్సరానికి 18% తదుపరి వడ్డీతో, అదనపు ఖర్చులు, ఛార్జీలు, వ్యయాలాంటివి చెల్లింపబడే/లేదా గుర్తించిన తేది వరకు వర్తించబడును. హెచ్.డి.ఎఫ్.సి కు ఋణగ్రహీతలు తిరిగి చెల్లింపులో విఫలం చెందినట్లయితే, హెచ్.డి.ఎఫ్.సి వారు పై సెక్యూర్డ్ అస్తు(లు) / స్థిరాస్తు(లు) తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టం సెక్షన్ 13(4) క్రింద సంబంధిత ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధు(లు) ఖర్చులు మరియు పర్యవసానాలకు మొత్తం బాధ్యత వహించగలరు.

ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధు(లు) హెచ్.డి.ఎఫ్.సి వారిని సంప్రదించకుండా పైన వివరించిన సెక్యూర్డ్ అస్తు(లు) / స్థిరాస్తు(లు)ను అమ్మకంగాని, లీజు లేదా ఇతరత్రములకు బదిలీచేయుట నిషేధించబడినది. ఎవరైనా వ్యక్తి చట్టం లేదా నియమాలను ఉల్లంఘించినట్లయితే అదే అలాచేయుటకు ప్రేరేపించినట్లయితే వారికి చట్టం క్రింద చట్టబద్ధంగా జైలు శిక్షలేదా జరిమానా విధించబడుతుంది.

ప్రదేశము : విజయవాడ
తేది : 01-10-2023

సం/- అధీకృత అధికారి
హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి దుర్మరణం

కృష్ణలంక(విజయవాడతూర్పు): ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన ఘటన కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కృష్ణాజిల్లా మొవ్వ మండలం పెదపూడి గ్రామానికి చెందిన కట్టా వెంకటరమణ(48) పోరంకిలో నివాసం ఉంటున్నాడు. కూచిపూడి పీఏసీఎస్ సెక్రటరీగా పని చేస్తున్నాడు. శనివారం ఉదయం 10 గంటల సమయంలో తన ద్విచక్ర వాహనంపై వారధి ఫ్లై ఓవర్ వద్దకు వెళ్లేసరికి బెంజిసర్కిల్ వైపు నుంచి బస్టాండ్ వైపు వేగంగా వెళ్తున్న ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. దీంతో వెంకటరమణ తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తమ్ముడు శ్రీనివాసరావు ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి, విజయవాడ-1
"ఇ" ప్రొక్యూర్‌మెంట్ షార్టు టెండరు ప్రకటన NIT NO.17/ENG/2023-24

శ్రీ అమ్మవారి దేవస్థానము నందు 1. శివాలయం వద్ద రాతి నవగ్రహ మండపము నిర్మించుటకు 2. దసరా ఉత్సవములు సందర్భంగా దుర్గా ఘాట్ ఎదురుగా తాత్కాలిక బ్యారికేడ్ ఏర్పాటు చేయుటకు 3. వాటరు ప్యాకెట్లు సప్లయి చేయుటకు 4. ఐరన్ ఫుట్ బ్రిడ్జి నిర్మించుటకు గాను టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తిగలవారు https://tender.apeprocurement.gov.in లో Endowments department వర్కు పందు దర్శించవచ్చును. టెండర్లు డౌన్ లోడు ది:01-10-2023 ఉ. 11.00గం.ల నుండి. టెండరు దాఖలు చేయు చివరి తేది సీ.నెం.1 కు ది:09-10-2023 మరియు సీ.నెం.2,3,4 కు ది.04-10-2023 మ. 12.00 గం.లకు. పూర్తి వివరములకు కార్యాలయము పనివేయు వేళలలో లేదా ఫోన్: 0866-2423800 కు సంప్రదించగలరు.

ఆర్జిత సేవ, పరోక్ష సేవా మరియు వసతి గదుల కొరకు https:// kanakadurgamma.org నందు చూడగలరు.

కర్నాటి రాంబాబు, ఛైర్మన్, ధర్మకర్తల మండలి — సం/- డి. భ్రమరాంబ, కార్యనిర్వహణాధికారిణి

పురపాలక సంఘ కార్యాలయము,పెడన

ఆర్.ఓ.సి. నెం. 04/2023-E1 తేది.30.09.2023

బహిరంగ వేలం ప్రకటన

పెడన పురపాలక సంఘ కార్యాలయము ప్రక్కన ఉన్న ఐ.ఎల్.ఎస్.ఆర్. కాంపౌండ్ నందు ఇంజనీరింగ్ విభాగమునకు సంబంధించి నిరుపయోగముగా ఉన్న ఇనుప పాత సామాగ్రి, పాత ట్యాంక్ రైట్లు మరియు పాత వాటర్ ట్యాంకర్ ఇంజన్ నెం. AP 16 TA 3427 మరియు పెడన పురపాలక సంఘం హెడ్ వాటర్ వర్క్స్ నందు నిరుపయోగముగా ఉన్న పీడు సామాగ్రి, పాత వాల్వులు, పాత మోటర్లు మరియు ఇతర నిరుపయోగముగా ఉన్న సామాగ్రిని మరియు ఐ.ఎల్.ఎస్.ఆర్. కాంపౌండ్ వద్ద ఉన్న ప్రజారోగ్య విభాగమునకు సంబంధించి పాత వాహనములు అనగా ఆటోలు, ట్రాక్టర్లు మరియు పాత ట్రైలర్స్ విక్రయం నిమిత్తం పురపాలక సంఘ ఆవరణ యందు ది. 16.10.2023 సాయంత్రం గం.లు 3:30 నిమిషాలకు బహిరంగ వేలం నిర్వహించబడును. సదరు వేలములో పాల్గొనదలచినవారు వివరములు ఆఫీసు కార్యాలయము పని వేళల యందు తెలుసుకొనవచ్చును.

సం/- బి. మహేంద్ర
కమీషనరు, పెడన పురపాలక సంఘం.

రూ.కోటితో కాపు కమ్యూనిటీ భవనం

మచిలీపట్నం ఎంపీ బాలశౌరి



కాపు కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే వంశీమోహన్

హనుమాన్‌జంక్షన్ రూరల్(గన్నవరం): గన్నవరం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో రూ.3.50 కోట్ల వ్యయంతో పలు కమ్యూనిటీ హాళ్లు, అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. హనుమాన్‌జంక్షన్‌లో రూ. కోటి వ్యయంతో నిర్మించనున్న కాపు కమ్యూనిటీ భవనానికి గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్‌తో కలిసి ఎంపీ బాలశౌరి శనివారం శంకుస్థాపన చేశారు. స్థానిక ఇందిరానగర్‌లో నిర్మించనున్న కాపు కమ్యూనిటీ భవనానికి ఎమ్మెల్యే వంశీమోహన్ చొరవతో సీఎండీఎఫ్ నిధులు రూ.25 లక్షలు మంజూరు కాగా, ఎంపీ లాడ్స్ నుంచి రూ.50 లక్షలు, దాతల నుంచి సేకరించనున్న మరో రూ.25 లక్షలు కలిపి రూ.కోటి వ్యయంతో దాదాపు వెయ్యి మంది సామర్థ్యం కలిగిన కాపు కమ్యూనిటీ భవనాన్ని నిర్మించనున్నట్లు ఎంపీ బాలశౌరి వివరించారు. గన్నవరం నియోజకవర్గంలో తన ఎంపీ లాడ్స్ నిధుల నుంచి ఎమ్మెల్యే వంశీమోహన్ సూచనల మేరకు మరో రూ.2 కోట్లు వివిధ అభివృద్ధి పనులకు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇవి కాక కేంద్ర ప్రభుత్వ సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.కోటి వ్యయంతో ఎస్సీ, బీసీ ఏరియాల్లో మరో నాలుగు కమ్యూనిటీ హాళ్లను నిర్మించ తలపెట్టినట్లు ఎంపీ బాలశౌరి వివరించారు. కాపు కమ్యూనిటీ భవనాన్ని పూర్తి నాణ్యతా ప్రమాణాలతో, చక్కటి సదుపాయాలతో, సకల సదుపాయాలతో సర్వాంగ సుందరంగా నిర్మించాలని పంచాయతీరాజ్ ఏఈ డి.జయరాజును ఎంపీ బాలశౌరి ఆదేశించారు. అంతకు ముందు తారకరామ కాలనీలో రూ.15 లక్షల ఎంపీ లాడ్స్ నిధులతో నిర్మించనున్న రజక కమ్యూనిటీ భవన నిర్మాణానికి కూడా ఎమ్మెల్యే వంశీమోహన్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఇందిరానగర్ బీసీ కాలనీ, బాపులపాడు ఎస్సీ కాలనీల్లోనూ కమ్యూనిటీ హాళ్లు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని ఎంపీ, ఎమ్మెల్యేలకు స్థానికులు విజ్ఞప్తి చేయటంతో సానుకూలంగా స్పందించారు. ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నక్కా గాంధీ, పార్టీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఆవిర్నేని శేషగిరిరావు, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు యర్రంశెట్టి రామాంజనేయులు, గన్నవరం ఏఎంసీ చైర్మన్ రామిశెట్టి అంజనీ కుమారి, బాపులపాడు జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, ఎంపీపీ యర్రగొర్ల నగేష్, సర్పంచ్ సరిపల్లి కమలాబాయి, ఎంపీటీసీ సభ్యురాలు నూకల జ్యోతి, పలువురు కాపు నాయకులు పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTO MOBILE

■ మంచి రన్నింగ్ కండిషన్‌లో 2012 మోడల్ 27 సీట్స్ టాటా మార్కోపోల్ స్కూల్ బస్ అమ్మకమునకు కలదు. 32 - 40 సీట్స్ మినీ బస్‌లు కావలెను. ✆ 93905 44926

EDUCATION

■ శ్రీనివాస టెక్నికల్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940

DISTANCE EDUCATION

■ Prabhas College (1994) VJA : (Dist/Online):MBA, MCA, BCA, BBA,BA, B.Com, B.Sc., MA, M.Com, M.Sc., B/M.Lis, B.Ed. (R) ✆ 0866-2532525/1306, 94418 02525

HOME TUITIONS

■ ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్: LKG to PG, NEET, IIT, EAMCET, B.Tech, CA-CPT, BITSAT ఆల్ ట్యూటర్స్ కావాలన్నా సంప్రః VJA. ✆ 92900 05677, 74165 35749

SPOKEN HINDI & ENGLISH

■ Learn Online / Offline Spoken Hindi / English & French within 30 Days. 100% Guarantee for all ages. Free Demo. Cont : ✆ 98495 42456

REAL ESTATE

■ శ్రీ గురుదత్త రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ: ఇండ్లు, ఇండ్ల స్థలాలు, అపార్ట్‌మెంట్స్ అమ్మదలచిన, కొనదలచిన వారు సంప్రః Opp: నారాయణ కాలేజి, భవానీపురం, VJA-12. ✆ 99519 75441

FLAT FOR SALE

■ సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, మారుతీ కార్ల షోరూం వెనుక, షిర్డిసాయి హైట్స్‌లో ఫుల్లీ ఫర్నిష్డ్ 3 BHK ఫ్లాట్స్ (టోటల్ ప్లింత్ ఏరియా 1431 చ.అ.) 4th ఫ్లోర్, 2 ఫ్లాట్స్ E/F, W/F అమ్మకం. ✆ 98492 42413

■ కానూరు, మహదేవపురం కాలనీ వద్ద ఫుల్లీ ఫర్నిష్డ్ 2 B/R ఫ్లాట్స్, కార్ పార్కింగ్, అన్ని సౌకర్యాలతో అమ్మకమునకు కలవు ✆ 81211 51014

■ కానూరులో New 2 BHK ఫ్లాట్స్ (Plinth 1000 S.ft. + 200 S.ft) గృహప్రవేశంకు సిద్ధంగా కలవు. అవసనూరులో Open ప్లాట్స్ అమ్మకంకు కలవు.చ.గ 5,000/- మాత్రమే ✆ 99497 96940

■ కానూరు : PVP సిద్ధార్థ కాలేజ్ దగ్గర, క్యాంబ్రాడ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఎదురుగా, E/F 2 BHK (1300 Sft.) ఫ్లాట్ అన్ని సౌ॥లతో అమ్మకం. 52 లక్షలు. ✆ 98661 49659

■ విజయవాడ న్యూ రాజరాజేశ్వరిపేట రైల్వే ఎంప్లాయిస్ కాలనీలోని రమ్య రెసిడెన్సీ నందు 2 బెడ్‌రూమ్ ఫ్లాట్ గృహప్రవేశానికి సిద్ధంగా కలవు ✆ 92464 72213, 94404 42526

■ శివపార్వతి ప్రెస్టేజ్ ఎస్టేట్స్ వంటకాలువ రోడ్డు ఆనుకొని తులసినగర్‌లో 2000, 2200 Sft East & North Face Land Owner Flats అమ్మబడును. సంప్ర: ✆ 94908 72459

■ కానూరు, సిద్ధార్థనగర్, 1st లైన్‌లో E/F, న్యూ 3 BHK ఫ్లాట్స్ (ఫ్లోర్‌కి 1 ఫ్లాట్) ఫుల్లీ ఫర్నిష్డ్ విత్ కబోర్డ్స్, కార్ పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ఫోన్: 79932 85116

■ విజయవాడలో BSNL ఆఫీస్ మెయిన్ గేటు ఎదురు సందులో చుట్టుగుంట సెంటర్ JMD భవన్ G/Fలో లిఫ్ట్ సౌకర్యంతో ఫుల్ ఫర్నిష్డ్ 3 BHK (తూర్పు) ఫ్లాట్ అమ్మబడును. 94401 04646

■ విజయవాడ, కానూరు బందర్ రోడ్డుకు అతి సమీపంలో, మన కళ్యాణ మండపం దగ్గర, ప్రీమియం 3 BHK (2400 Sft) ఫ్లాట్స్ అమ్మకం. ఫుల్లీ వెంటిలేషన్, 1 ఫ్లాట్ / ఫ్లోర్, కనెక్టింగ్ 80 ఫీట్ మహదేవపురం రోడ్డు. ఫోన్: 72072 60856

■ VJA సిటీ : రామవరప్పాడు ఫ్లై ఓవర్ అప్రూవ్డ్ లే అవుట్ LP No : 7/2023 గేటెడ్ కమ్యూనిటీలో 60/40 బి.టి.రోడ్, బిల్డర్స్‌పార్క్స్, UG డ్రైనేజ్, క్లబ్‌హౌస్, స్విమ్మింగ్ పూల్ : ఫంక్షన్‌హాల్, ID గేమ్స్, విల్లాస్ - లిఫ్ట్ సౌకర్యం & ఓపెన్ ప్లాట్స్ కలవు. బ్యాంక్‌లోన్ చ॥గ॥ 20,000/- వస్తుంది. ఫోన్ : 77993 38777

■ "0" Kms from SEZ Financial Dist, Gachibowli, Hyd. Luxury Gated Apartments, 2 / 3 / 4 BHK Flats for Sale. Near Google, Amazon etc., Ph : 9849025003.

HOUSE FOR SALE

■ విజయవాడ, ఏలూరు రోడ్డు మాచవరం, SRR కాలేజీ ఎదుట 165 చ॥గ॥ల లో పెంకుటిల్లు అమ్మకంనకు కలదు. సంప్ర : ✆ 98499 77702

■ విజయవాడ, నందమూరినగర్, తోటవారి వీధి పడమర ఫేసింగ్‌తో 60,100 చ.గజాలలో 2 BHK ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మకానికి కలవు. ✆ 94908 40535, 77940 68616

■ నిడమానూరు, బిస్కెట్ ఎదురు రోడ్డు, రామానగర్‌లో 100 గజాల్లో నూతనంగా నిర్మించిన 2 BHK ఇండివిడ్యువల్ హౌస్ తూర్పు ఫేస్‌తో అమ్మకము. ✆ 98669 35667, 93929 47777

LAND FOR SALE

■ మైలవరం మండలం, జరిగాలపల్లి గ్రామం, ఆర్.యస్.నెం. 149/1, య. 2.50 సెంట్లు భూమి యజమాని చేపదాను, విజయవాడ. వ్యవసాయ భూమి అమ్మబడును. సంప్ర. ✆ 94933 01388

■ బాపట్ల జిల్లా, కొరిశపాడు (మం), దైవాలరావూరు గ్రామంలో గల 19 ఎకరాల వ్యవసాయ భూమి (Agri-Land) అమ్మబడును. సం॥ ✆ 99891 57441, 99088 62323

■ విశాఖలో పరవాడ దీపాంజలినగర్ ఎదురుగా VUDA వెంచర్స్ ఆనుకొని 20 ఎకరాలు భూమి అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983

SITE FOR SALE

■ కృష్ణా జిల్లా బాపులపాడు మం॥ A శీతారామపురం తేలప్రోలు సెంటరు నందు గల షాపింగ్ కాంప్లెక్స్ మరియు 2 ఇంటి స్థలాలు (ఒక్కొక్కటి 7 సెంట్లు) అమ్మబడును. ఫోన్: 92472 67988

PLOT FOR SALE

■ ఫ్లాష్! విజయవాడ, కంకిపాడుకు దగ్గరలో హైవేను ఆనుకొని CRDA వెంచర్‌లో అపార్ట్‌మెంట్ కట్టుకునే 400 చ॥గ॥ నుంచి 800 చ॥గ॥ల వరకు ప్లాట్లు కలవు ✆ 93468 22484

■ బందరు రోడ్డు, AP CRDA లే-అవుట్ వెంచర్స్ పెనమలూరు, పోరంకి, గంగూరు, ఈడుపుగల్లు, నెప్పల్లి, కంకిపాడు, ముస్తాబాద్లో లోన్స్ ఫ్రెష్ స్పాట్ రిజిస్ట్రేషన్, 4 గ్రా బంగారం ఫ్రీ. ✆ 93466 81813

■ పెదపులిపాక NTR నగర్‌లో నెలకు 30 వేల రెంటు వచ్చు 12 ½ + 5 సెంట్లలో 2 BHK ఇల్లు మరియు తూర్పు, పడమర రోడ్లతో 4 సెంట్లు స్థలం అమ్మకం ✆ 85238 99999

■ విజయవాడ, గుణదల, బుడమేరు కట్ట, దేవినగర్ రోడ్, నూజివీడు హైవే రోడ్డులో రామవరప్పాడు రైల్వే స్టేషన్‌కు దగ్గరగా అన్ని వసతులు కలిగిన 316 చ.అ. స్థలం అమ్మకము. రేటు చ.అ. 32,000/- నో బ్రోకర్స్. ✆ 80506 99781, 91644 58824

■ రామలింగేశ్వర నగర్ (యనమలకుదురు) సాయిబాబా గుడి వెనుక, ముప్పవరపు లక్ష్మీపతి రోడ్ నందు, 206 చదరపు గజముల తూర్పు ఫేస్ స్థలము అమ్మకము. 94407 66825

■ కొమరవోలు గ్రామ పరిధిలో పామర్రు-గుడివాడ హైవే రోడ్డు ఆనుకొని వున్న KIRAN BABU'S DREAM CITY PHASE-3 CP No. 22/2017/VJA వెంచర్‌లో తూర్పు వైపు ప్లాటు నెంబర్ 36- 195 చ॥గజాలు, ప్లాటు నెంబర్ 45- 257.50 చ॥గజాలు, ప్లాటు నెంబర్ 35- 230.85 చ॥గజాలు, ప్లాటు నెంబర్ 46- 318.37 చ॥గజాలు, ప్లాటు ఏక బిట్టుగా మొత్తము 1000 చ॥గజాలు, అమ్మకమునకు కలదు. కమర్షియల్‌గా కూడా వాడుకోవచ్చు. కొనాలనుకొనేవారు సంప్రదించాల్సిన నెంబర్ ఏక మొత్తముగా కానీ ప్లాట్లు, ఒక్కొక్క బిట్గా కానీ అమ్మబడును. సంప్ర. 94402 00907, 94404 44336

■ పామర్రు, రెసిడెన్షియల్ ఏరియా నందు 4.75 సెంట్లు పడమర ఫేస్ స్థలము మరియు 3.0 సెంట్లు తూర్పు ఫేస్ స్థలము అమ్మబడును. Ph: 9000392882

TO-LET

■ విజయవాడ, ఇన్నర్ రింగ్‌రోడ్, ఇండియన్ పెట్రోల్ బంక్ ప్రక్కన, కొనకళ్ళ స్టీల్ షాపు దగ్గర CMR వేణుగానం అపార్ట్‌మెంట్‌లో గ్రౌండ్ ఫ్లోర్ నందు 2 BHK ఫ్లాట్ అద్దెకు కలదు. ✆ : 94415 62440

స్థలాలు కావలెను

■ గుడివాడ ఉయ్యూరు విజయవాడ నందు ప్రముఖ ప్లే స్కూలు కొరకు 500 గజాల ఖాళీ స్థలం లీజుకు కావలెను. సంప్రదించండి: 96678 99196

TO-LET COMMERCIAL

■ గవర్నరుపేట హెల్ప్ హాస్పిటల్ ప్రక్కన NTR సహకార భవన్ ఎదుట కమర్షియల్ బిల్డింగ్ ఫస్ట్ & 2nd ఫ్లోర్ 3500 S.ft. ఆఫీసులకు అద్దెకు. సంప్ర : ✆ 94402 17950

■ విజయవాడ, అజిత్‌సింగ్‌నగర్, సున్న మెయిన్ రోడ్డు, బ్రహ్మం గారి గుడి దగ్గర వీలర్‌రోడ్డులో 3rd బిల్డింగ్ గ్రౌండ్‌ఫ్లోర్ 1000 S.ft గోడౌన్, ఆఫీసులకు అద్దెకు: 9246472127/ 9705460588

■ పైపుల రోడ్డు సెంటర్ చివర, డిస్నీ ల్యాండ్ దగ్గర 300 గజాలు రేకుల షెడ్డు గోడౌన్‌కు అనువైనది అద్దెకు కలదు. ✆ 92901 67774, 94913 81698

■ విజయవాడ, MG రోడ్డు, లబ్బీపేట ఏరియాలో 4000 Sft కమర్షియల్ స్పేస్ ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 9014767835, 9391351752

■ తిరువూరు నందు తూర్పు ఫేసింగ్ కలిగిన గోడౌన్ మొత్తం గాని, విడిగా, ఇండస్ట్రియల్ పర్పస్ (58x25, 58x24, 58x64 షెడ్స్) అద్దెకు కలదు. 74HP కరెంటుతో 7799291750

SERVICES

BUSINESS OFFER

■ మీకు తెలిసిన వంట నైపుణ్యంతో మీ ఇంట్లోనే షీరో హోమ్ ఫుడ్ టిఫిన్ ని ప్రారంభించి ప్రతినెలా స్థిరమైన ఆదాయాన్ని పొందండి ఉచిత సెమినార్‌లో పాల్గొనేందుకై ఫోన్ : 63095 27444

■ హైదరాబాద్‌లో కొత్తగా ప్రారంభించిన కంపెనీ కొరకు ఫ్రాంచైజ్ మరియు ఇన్వెస్టర్స్ (పెట్టుబడిదారులు) కావలెను. రమ్య ఫోన్ : 8143814379

CONSULTANCY

■ రామకృష్ణ గ్రూపు, (Man Power Supply Company) VJA-HYD. టెలీకాలర్స్, సెక్యూరిటీ గార్డ్స్, అకౌంటెంట్స్, సూపర్‌వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, టీమ్‌లీడర్స్, అడ్మిన్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, హౌస్‌కీపింగ్, HR మేనేజర్స్ సప్లయ్ చేయబడును.✆ 92814 52830, 92814 52840

HOMECARE SERVICE

■ రామకృష్ణ ఓల్డేజ్ హోమ్ (AP No.1) 24 గం॥లు వృద్ధులను, పేషెంట్ల సేవకు, బేబీకేర్, ఇంటిపని, వంటపనికి పనిమనుషులను మీ ఇంటికి పంపగలము ✆ 95420 855 88, 95423 05588

PEST CONTROL

■ Dr. Pest Management Solutions చెదల నివారణలో అనుభవం కలిగిన సంస్థ. ఏలూరు రోడ్డు, కొత్తవంతెన సెంటర్, విజయవాడ. సంప్ర॥ ✆ 99480 93509, 92917 01348

వధువు కావలెను

■ 27 సం/పురుషుడు/మంచి రంగు/బి.ఫార్మసీ /ఎస్సీ/ క్రిస్టియన్/వ్యవసాయంపై ఆసక్తి/ కులం ప్రాతిపదిక లేదు/దేవుని భయం కలిగిన వధువు కావలెను. సంప్రదించండి ✆ + 91 99854 53635

■ రెడ్డి 42, విడో నో ఇష్యూస్, అమెరికాలో జాబ్ 7లక్షలు ఆదాయం గల వరునికి చదువుకున్న అందమైన వధువు కావలెను. అర్జంట్ సంప్ర॥ 9441275534, 9949054914

WANTED

■ రామకృష్ణ హోంకేర్ సర్వీస్: VJA, HYD శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులసేవకు వంట/ఇంటిపని, బేబీకేర్ వర్కర్స్ కావలెను. జీ. 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్ 5 వేలు ✆ 8639756217, 8639756214

■ సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపర్స్,కంప్యూటర్ ఆపరేటర్స్ విజయవాడ సిటీ, పరిసర ప్రాంతాలలో అర్జెంట్‌గా కావలెను. Qly. 10th Pass / Fail. 7330911212, 7093801212, 9491771179.

■ ప్రముఖ కెమికల్ కంపెనీలో పనిచేయుటకు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి తెలుగు, ఇంగ్లీష్, హిందీ, తమిళ్ మాట్లాడగల (Female) కావలెను Email: asiancropcarevja@gmail.com

■ విజయవాడ, మొగల్‌రాజపురంలో ప్యూర్ వెజిటేరియన్ రెస్టారెంట్‌నందు పనిచేయుటకు మేనేజర్, క్యాషియర్ కావలెను ✆ 79890 37277

■ వాచ్‌మెన్ కావలెను. విజయవాడ, పాత రాజరాజేశ్వరి పేట, J.P. అపార్ట్‌మెంట్, A-బ్లాక్, వసతి సౌకర్యం కల్పించబడును. సంప్ర :✆ 99493 70572, 94947 57708

■ బెంజిసర్కిల్ సమీపంలోని ప్రముఖ మాల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (M) కావలెను. డ్యూటీ 8గం.12,000/- 12గం. 16వేలు. ఎక్స్ట్రా ESI+PF కలదు ✆ 63010 23464, 94912 98192

■ విజయవాడ, లయోలా కాలేజీ దగ్గర హాస్పిటల్ నందు ల్యాబ్, రిసెప్షనిస్ట్ కమ్ ఫ్రంట్ ఆఫీస్ మేనేజర్, పర్సనల్ అసిస్టెంట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ✆ 8142 666 222

■ ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30 సం॥లోపు, హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 83329 45498

■ హాస్పిటల్ స్టాఫ్ (స్త్రీ/పు) కావలెను. నివాస వసతి కలదు. బాలాజీ ENT హాస్పిటల్, 29-10-15, నరసింహారావునాయుడు వీధి, సూర్యారావుపేట, VJA. ✆ 83318 52719

■ ప్రముఖ జిరాక్స్ షాప్ నందు జిరాక్స్ ఆపరేటర్లు స్త్రీ, పురుషులు & మీ-సేవ సెంటర్‌లో DTP ఆపరేటర్లు తెలుగు, ఇంగ్లీష్ టైప్ చేయుటకు కావలెను. ✆ 98480 75173, 94403 37181

■ ఇంటివద్ద నుండి పనిచేయండి. అదనపు ఆదాయం పొందండి. గృహిణులు, విద్యార్థులు, ఉద్యోగులు, Retd పర్సన్స్, వ్యాపారులు సంప్రదించండి. ✆ 90631 31132

■ రామకృష్ణ గ్రూపు, (Man Power Supply Company) VJA-HYD. టెలీకాలర్స్, సెక్యూరిటీ గార్డ్స్, అకౌంటెంట్స్, సూపర్‌వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, టీమ్‌లీడర్స్, అడ్మిన్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, హౌస్‌కీపింగ్, HR మేనేజర్స్ కావలెను. ✆ 92814 52836, 92814 52837

■ Join as an insurance company agent P/F time. No target suitable for employees, businessman, housewives and students. ✆ 80965 69579

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డోర్స్ డ్రైవర్స్-3, హెల్పర్స్-5, 30 సం. లోపు జీ. 18-25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 90300 44671

■ రామకృష్ణ ఓల్డేజ్ హోమ్ (AP No.1) హైదరాబాద్: విజయవాడ కొరకు అకౌంటెంట్స్, అడ్మిన్స్, మేనేజర్లు స్త్రీ/పు కావలెను. భోజనం + వసతి + మంచి జీతం కలదు ✆ 94413 81122, 94408 41122

■ రామకృష్ణ ఓల్డేజ్ హోమ్ (AP No.1) హైదరాబాద్, విజయవాడ కొరకు టెలికాలర్స్, కస్టమర్ కేర్, మార్కెటింగ్ టీం, అడ్మిన్స్, మేనేజర్లు, అకౌంటెంట్లు, టీమ్ లీడర్లు, సూపర్‌వైజర్లు, 10th ఆపైన చదివిన 25-50 సం॥రాలు కల్గిన స్త్రీ/పు కావలెను. భోజనం + వసతి + మంచి జీతం కలదు ✆ 94413 81122, 94408 41122

■ రామకృష్ణ గ్రూపు, Hyd, VJA, బెంగుళూరు, చెన్నై కొరకు సూపర్‌వైజర్లు, టీం లీడర్లు, అడ్మిన్స్, మేనేజర్లు కొరకు Ex. ఆర్మీ స్టాఫ్ కావలెను. భోజనం+వసతి+మంచి జీతం కలదు ✆ 94916 51122, 94918 21122

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (AP No.1) విజయవాడ శ్రీమంతుల ఇండ్లలో మునలివారికి సేవచేయుటకు M/F కావలెను. భోజనం + వసతి కలదు. జీ: 15-16 వేలు. ✆ 8247500792, 8247500683.

■ చిట్టినగర్, లేడీస్ టైలర్ షాప్‌లో బంగాలు, మోడల్ బ్లౌజులు, లేహంగాస్, పంజాబీ డ్రెస్సులు, చుడిదార్స్, మగ్గం వర్క్స్ కొరకు లేడీస్ టైలర్స్ కావలెను. ✆ 99634 53635, 81063 91454

■ క్లాత్ షాపులో పనిచేయుటకు 10th చదివిన యువకులు కావలెను. జీతం: 13 వేల నుండి 15 వేలు. షాపు నెం. 78, 79, కృష్ణవేణి క్లాత్ మార్కెట్, పంజా సెంటర్, విజయవాడ-1.

■ విజయవాడ ఆటోనగర్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కావలెను. 8 గం॥, జీతం: 12 వేలు, Q: ఇంటర్, Age: 50 సం॥ లోపు. సంప్ర: 95020 64738, 92472 71222

■ VJA రాఘవయ్య పార్క్ దగ్గర హాస్పిటల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (12గం. డ్యూటీ, జీతం: 14K) & నర్సులరోడ్డులో ఆయాలు కావలెను. 8 గం॥ల డ్యూటీ. సంప్ర : ✆ 93911 11702

■ హైదరాబాద్‌లో ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ J.Groupలో పనిచేయుటకు ఎగ్జిక్యూటివ్స్ మరియు మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను. జీతం: 15000 to 25000 (కమీషన్+టీఏ+ఇన్సెంటివ్స్) Qul: 10th to Any Degree. ✆ 73961 85576, 80081 97227

■ Join our team For more Income, Are you working for a rewarding career opportunity intermediate, Age 21 years & retired persons also. ✆ 96770 54487

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 95736 33520, 90596 33520

■ విజయవాడ గురునానక్ కాలనీలో Amyra Silver స్టోర్ నందు పనిచేయుటకు సీనియర్ సేల్స్‌మెన్ / ఉమెన్ కావలెను. Q: ఇంటర్ / డిగ్రీ వయస్సు : 21-30 జీతం 15-20 వేలు PF/ESI కలదు. ✆ 99855 55073

■ శ్రీ సాయి అంజన చిట్‌ఫండ్స్ గాంధీనగర్, విజయవాడ బ్రాంచ్ నందు పనిచేయుటకు రికవరీ స్టాఫ్ (Male) & అకౌంట్స్ స్టాఫ్ (Female) కావలెను. సంప్ర. ✆ 76600 08326, 63034 19997

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు పనిచేయుటకు టెలికాలర్స్ (మహిళలు) కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర. ✆ 99494 36450

■ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12గం॥ డ్యూటీ -15000జీతం.Qlf:10th. Age:25-45 (విజయవాడ సిటీ వారికి ప్రాధాన్యత). MEGA Group Man Power & Security. సంప్ర.7032610569

■ కేర్‌టేకర్ కావలెను. గుంటూరులో మా ఇంట్లోనే ఉండి పెద్ద వయస్సు గల మగవారిని ఇంటి వద్ద మరియు ఆఫీసు వద్ద బాగోగులు చూసుకొనుటకు ఏ బాదరబందీ లేని మగవారు మాత్రమే కావలెను. కనీసం 10వ తరగతి చదివి ఉండవలెను. జీతము: 12000/- + బోనస్ : 4000/- మరియు భోజనం, వసతి కల్పించబడును. వివరములకు 9010299252 ఫోన్ నెంబర్‌ను సంప్రదించగలరు.

■ Wanted Marketing executives, Hostel wardens & class incharges to work in sri medha college located in labbipet. only male. Salary based on experience. 6302484206

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736826.

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీతం: 18K. Ph: 98485 71888 / 91609 00024

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడి వార్డెన్స్, టేకివంట మనుషులు, ఆయాలు, భార్యాభర్తలు, గార్డెన్ పని & ఆవులు చూసుకొనుటకు వాచ్‌మెన్ కావలెను. ఫోన్.9515647797, 8391036981

■ కన్సల్టెన్సీకాదు. VIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP&డ్రైవర్స్ కావలెను.జీ:12,000/- - 35,000/- ఫ్రీ రూమ్ + భోజనం. HYD. Ph: 7995984445.